


19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 10 మే 2025 పేజీలు : 8


### సజావుగా జరుగుతున్న

## ధాన్యం కొనుగోలు

**-నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు**

**-కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి.**

**-ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 9:** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల్ రూరల్ మండలం లోని పొలాస బాల పెల్లి పి.ఎ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జగిత్యాల రూరల్ మండలంలో బాల పల్లి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు మిల్లులకు పంపుతున్నామని, రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ 2లో

## ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-సామాన్య వ్యక్తుల చంపడం హేయమైన చర్య**

**-భారత్ పేరు ఎత్తకుండా చర్యలు ఉండాలి**

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 9 :** ఉగ్రవాదులు సామాన్య భారతీయులను దాడి చేసి చంపడం హేయమైన చర్య అని ఉగ్రవాదుల దాడులను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో భారత్ సైన్యానికి సంఘీభావం తెలిపుతు విధంగా పార్టీలకు అతీతంగా శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు సంఘీభావ ర్యాలీనీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విప్ లక్ష్మణ్ కుమార్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు వివిధ పార్టీల నాయకులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు. నంది చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు జాతీయ జెండాలను పట్టుకొని పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీనీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాంలో అమాయక భారతీయులను పాకిస్తాన్ తీవ్రవాదులు కాల్చి చంపిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేసిన సైనిక చర్యకు ఏఐసిసి అగ్రనాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలియజేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వనికి రాజకీయాలకు అతీతంగా మేము అండగా ఉంటామని,తీవ్రవాదులను పోషించుకుంటూ దాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్ కి బుద్ధి చెప్పే విధానంగా సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన సైనిక చర్యను హర్షిస్తున్నామని పేర్కొన్నారు. భారత దేశ రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వనికి మేము అండగా ఉంటామని,వారు ఎటువంటి చర్యలు తీసుకున్న దానికి మా మద్దతు ప్రకటిస్తామని,భారత దేశం వైపు కన్నెత్తి చూడటానికే పాకిస్థాన్ కి వెన్నులో వణుకు పుట్టే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,బీజేపీ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 9 :** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన గిద్దె రాజయ్య కూతురు స్వేచ్ఛ వినికి సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందిపడుతూ ఉండగా గ్రామ మాజీ సర్పంచ్ చందా రజిత శేఖర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి స్వేచ్ఛ వినికిడి సమస్యను తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా హైదరాబాద్ కోటి ఈఎన్టీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 8 లక్షల రూపాయల ఎల్ఓసీని మంజూరు చేయించారు. శుక్రవారం స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ జగిత్యాలలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు. వెంటనే స్పందించి 8లక్షల ఎల్ఓసీ మంజూరు చేసిన ఎమ్మెల్యేకు స్వేచ్ఛ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరమని, సీఎం సహాయ నిధి దరఖాస్తులను ఆన్లైన్ చేయడం ద్వారా లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు వారి సమాచారం తెలుసుకోవచ్చని, మొబైల్ కు సంక్షిప్త సమాచారం అందుతుందని, ఆన్లైన్ వ్యవస్థ తీసుకురావడం ద్వారా ఎలాంటి అవకతవకలకు చోటు ఉండదని, లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతా నెంబర్ పై చెక్కు వస్తుందన్నారు. ఆరోగ్య శ్రీ లో అదనపు వ్యాధులను చేర్చి,బీద మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య చికిత్స కోసం రేవంత్ రెడ్డి 2లో

### వైభవంగా నారసింహుని

## వసంతోత్సవ వేడుకలు

**-వైభవంగా నారసింహుని వసంతోత్సవ వేడుకలు**



రామ కిష్టయ్య సంగన భట్ల... ధర్మపురి క్షేత్రంలో శుక్ర వారం రాత్రి లక్ష్మీనార సింహుని వసంతోత్సవ వేడుకలు వైభ వోపేతంగా జరిగాయి. క్షేత్రంలో నిర్వ హిస్తున్న శ్రీలక్ష్మీనరసింహా నవ రాత్రి ఉత్సవాలలో అంతర్భాగంగా దేవ స్థానంలోని ప్రధానాలయాలైన శ్రీ యోగా నంద, ఉగ్ర నారసింహాలయాల లో శుక్ర వారం రాత్రి పల్లవోత్సవం, వసంతో త్సవం, పుష్పోత్సవం, నానావిధ ఫల రసోత్సవాది వేడుకలను సనాతన సాంప్రదాయ వేదోక్త రీతిలో నిర్వహించారు. దేవస్థానం ఏసి,ఇఓ శ్రీనివాస్ సంకటాల, మార్గదర్శకత్వంలో, చైర్మన్ జక్కు రవీం దర్ నేతృత్వం లోని ధర్మకర్తల మండలి సభ్యుల పర్యవేక్షణలో ప్రధానాలయాల అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, నేరేళ్ళ శ్రీనివాసాచార్య, నరసింహా మూర్తి, వంశీ, విజయ్, అశ్విన్ కుమార్ ఆధ్వర్యంలో ఆస్థాన వేద పండితులు రమేశ శర్మ, సంపత్ శర్మ, రాజ గోపాల్ శర్మ, వేద పండితులు పాలేపు ప్రవీణ్ శర్మ, తాడూరి బాల కిష్టయ్య శర్మ బలరాం శర్మ, కాసర్ల వెంకట రమణ శర్మ, సంగన భట్ల నరసింహా మూర్తి రాత్రి నానావిధ ఫల. 2లో

## నూతన కార్యవర్గం ఎన్నిక




**చురకలు విలేకరి, జగిత్యాల, మే 9 :** తెలంగాణ రాష్ట్ర తుర్కకాశ సంక్షేమ సంఘం అధ్యక్షులు బడేసాబ్ ఆదేశానుసారం జగిత్యాల జిల్లా అధ్యక్షులు షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో శుక్రవారం అనంతారం గ్రామ తుర్కకాశ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తుర్కకాశ గ్రామ అధ్యక్షుడిగా షేక్ మదార్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ హుస్సేన్, సెక్రటరీగా సయ్యద్ సర్దార్, జాయింట్ సెక్రటరీగా సయ్యద్ సలీం, క్యాషియర్ గా షేక్ ఇమామ్, సభ్యులుగా సయ్యద్ అయ్యుబ్ ఎన్నికయ్యారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్



**చురకలు విలేకరి, బీర్ పూర్, మే 9 :** బీర్ పూర్ మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం బీర్ పూర్ తహసీల్దార్ ముంతాజోద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ హరీష్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 9 :** జగిత్యాల పట్టణంలో గురువారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం పై వెళుతున్న ముగ్గురు యువకులు బస్టాండ్ ఔట్ గెట్ సమీపంలో డివైడర్ను ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో పట్టణంలోని గోవిందు పల్లెకు చెందిన కొలగాని వెంకటేష్(18) సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. విద్యానగర్ కు చెందిన గడిల విగ్నేష్, చిలుక వాడకు చెందిన చెట్పల్లి అజయ్ తీవ్రంగా గాయపడగా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అజయ్ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై జగిత్యాల పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## సజావుగా జరుగుతున్న....

**మొదటి పేజీ తరువాయి.....** శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామా లీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల రూరల్ మండల్ తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**మొదటి పేజీ తరువాయి.....** సర్కార్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడ్ల జగదీష్,మహేశ్వర్ రావు, ప్రభాత్ సింగ్ ఠాగూర్, ఏనుగుల రాజు,రవి శంకర్,జంగిలి శశి, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో దొంగలు బీభత్సం



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 9:** జగిత్యాల పట్టణంలో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసిన దొంగలు నగదుతో పాటు నగలు ఎత్తుకెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున జగిత్యాల పట్టణంలోని శంకులపల్లి, శివాజీవాడ, జగిత్యాల బైపాస్ రోడ్డులో గల మూడు ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనానికి పాల్పడ్డారు. ఇండ్ల తాళాలను పగలగొట్టి బంగారు వెండి నగలతో పాటు నగదును ఎత్తుకెళ్లినట్లుగా తెలుస్తుంది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఇంటి యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సిఐకు సన్మానం



**చురకలు విలేకరి, హుజురాబాద్, మే, 09 :** హుజురాబాద్ పట్టణంలో శుక్రవారం రోజు రాత్రి హుజరాబాద్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నూతనముగా పదవి బాధ్యతలు చేపట్టిన సీఐ కరుణాకర్ కు కలిసిన సందర్భంగా హుజురాబాద్ డివిజన్ మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు జామే మస్జిద్ ఈద్గా కబ్రుస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో హుజరాబాద్ డివిజన్ జమాత్ ఉలేమా అధ్యక్షులు మిర్జా ఇమ్రాన్ బేగ్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షాకీర్ కలిసి హుజురాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ సన్మానం చేసిన సందర్భంలో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ హుజురాబాద్ అందరం కలిసి ఉంటాం ఒకరికి ఒకరు సహకరాలు చేసుకుంటాము మా వద్ద గంగా జమున తహసిప్ కొనసాగుతాది లా అండ్ ఆర్డర్ ఇక్కడ ప్రజలు ఇప్పుడు కూడా పూర్తిగా సహకరిస్తారని పోలీసులు వెంటనే హుజురాబాద్ పట్టణం జనం ఎప్పటికీ చాలా గౌరవం ఇస్తారని ఎప్పుడూ కూడా హుజురాబాద్ పట్టణం లో చాలా ప్రశాంత వాతావరణ ఉంటుందని మహమ్మద్ ముజాహిద్ ఈ సందర్భంగా తెలియజేశారు హుజురాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ ఇక్కడి నుండి మళ్ళీ బదిలీ అయ్యేటప్పటికీ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా ప్రమోషన్ తీసుకొని వెళ్లాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు

# వైభవంగా నారసింహుని వసంతోత్సవ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి....** రసాలతో, సుగంధ ద్రవ్యాలతో, స్వాముల ఉత్సవ మూర్తులను దేవస్థానంలో ప్రత్యేకంగా తీర్చి దిద్దిన వేదికపై ఉంచి, ఉపనిషత్ మంత్రాలతో విధివిధాన అభిషేకాది కార్యక్రమాలను నిర్వహించారు. వనవాసంలో ఉన్న విధంగా, యోగానంద, ఉగ్ర నారసింహ మూర్తులను పల్లవాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సర్వాంగ సుందరంగా అలంకృతుల జేసి, వృక్ష స్వరూపులైన నారసింహ మూర్తులను పూజించారు.

**భక్తిశ్రద్ధలతో హన్మాన్ పావు మండల దీక్షలు**

పవిత్ర గోదావరి నదీ తీరస్థ పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రం శుక్ర వారం హన్మాన్ భక్తజ నంతో నిండి పోయింది. వైశాఖ కృష్ణ దశమి నిర్వహించనున్న ఆంజనేయ జయంతి వరకూ 11రోజులు రోజుల పాటు హన్మాన్ పావు మండల దీక్షలు స్వీకరించడానికి సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్త, యాత్రికజనం భగవన్నామ స్మరణలతో, జయజయ ధ్వనాలతో క్షేత్రంలో భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. ఉదయాత్పూర్వం నుండే దూర ప్రాంతాలనుండి ప్రయి వేటు వాహనాలు, బస్సులలో క్షేత్రానికి చేరుకున్న భక్తులు, పవిత్ర గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించి, దేవస్థానంకు నూతన దీక్షా వస్త్రాలతో చేరుకున్నారు. విశేషించి దేవస్థానం లోని ప్రసన్నాంజనేయ మందిర ప్రాంగణాన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఒద్దిపర్తి నర్సింహమూర్తి, కళ్యాణ్ ఆధ్వర్యంలో హన్మాన్ భక్తులు మాల ధారణం, మంత్రోపదేశాలను పొందారు. అనంతరం స్వామి ప్రత్యేక పూజాదికాలాలలో పాల్గొన్నారు. మండల దీక్షలు తీసుకున్న హన్మాన్ దీక్షాపరులైన భక్తులు, ఇదివరకే మండల, అర్ధ మండల దీక్షలు స్వీకరించిన భక్తులతో ఆంజనేయ ఆలయ ప్రాంగణం భక్తజన సమ్మర్ధమైంది. నరసింహ నవరాత్రి వేడుకలలో అంతర్భాగమూ, అపురూప చందనోత్సవ కార్య క్రమం మంగళ వారం నిర్వహించిన క్రమంలో, పెద్ద సంఖ్యలో భక్తులు దేవ స్థానానికి విచ్చేశారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్, చైర్మన్ రవీందర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ శర్మ. ఆలయ అర్చకులు వొద్దిపర్తి నర్సింహమూర్తి, కళ్యాణ్ లు ప్రసన్నాంజనేయునికి ప్రత్యేక అభిషేకాలు నిత్యవిధి పూజలు, అర్చనలు గావించారు. ధర్మ కర్తల మండలి చైర్మన్, సభ్యులు, సిబ్బంది, కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# ఫ్లై ఆష్ బ్రిక్స్‌తో తక్కువ ధరల కట్టడాలు




**మొగ్గు చూపుతున్న గృహ నిర్మాణదారులు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 9. :** ఫ్లై యాష్ బ్రిక్స్ తో గృహాలు గోడలు అపార్ట్మెంట్లు నిర్మాణాలు తక్కువ ధరలోనే కానున్నాయి. దీంతో నిర్మాణదారులు ఎక్కువ శాతం ఫ్లై యాష్ బ్రిక్స్ వైపే మొగ్గు చూపుతున్నారు. అలాగే కమాన్ పూర్ మండలం లోని బ్రిక్స్ సింగరేణి సంస్థకు సైతం కట్టడాలకు కాంట్రాక్టర్లు తీసుకువెళ్తారు. ముఖ్యంగా ఈ ఫ్లై యాష్ బ్రిక్స్ మంచి గట్టి తనంతో ఉంటుంది. నిర్మాణ విషయానికి వెళ్తే ఎన్ టి పి సి కి చెందిన బూడిద క్రషర్లలో గల 12 ఎం ఎం 6ఎం చిప్స్ తోపాటు ఒక బస్తా సిమెంట్ మిక్సర్ ప్లాంట్ లో కలిపి దానిలో పూర్తిగా కలిసిన తర్వాత తోపుడు బండిలో తీసుకెళ్లి హైడ్రాలిక్ మిషన్లో వేసి మిషన్ తో గట్టిగా ప్రెస్ చేయడం జరుగుతుంది. మిషన్ ద్వారా పూర్తిగా గట్టిదనంతోపాటు నాణ్యమైన ఇటిక వెళు _ంది. దీని వెడల్పు 9 అంగుళాలు మరియు 8 అంగుళాలు ఉంటుంది. అలాగే సుమారు ఒక్కో ప్లాంట్లో 15 మంది వరకు ఉపాధి పొందుతారు. వారు రోజువారిగా 600 నుండి 800 రూపాయల వరకు సంపాదిస్తారు. నేడు మార్కెట్లో ఈ బిల్లా సుమారు 20 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. రెండు రోజులపాటు నీటితో క్యూరింగ్ చేసిన అనంతరం ట్రాక్టర్లలో గృహ నిర్మాణాల వారికి పంపించడం జరుగుతుంది. నిర్మాణం సమయంలో ఎక్కువ శాతం సిమెంట్ మాల్ తగలకుండా ఖర్చు తగ్గుతుంది. అలాగే మధ్యతరగతి వారికి ఈ ఇటుక ఎంతో ఉపయోగకరంగా మారింది.



**ప్రజలకు నాణ్యమైన ఇటిక అందిస్తున్నాం -భీమ గాని నరసయ్య గౌడ్.**



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఫ్లై యాష్ బ్రిక్స్ నాణ్యమైన బ్రిక్స్ అందజేయడం జరుగుతుందని యజమాని భీమగౌని నర్సయ్య గౌడ్ అన్నారు. ఇటుక తయారు చేసే సమయంలో సిమెంటు చిప్స్ బూడిద తగిన మోతాదులో వేసి నాణ్యమైన ఇటిక పంపించడం జరుగుతుంది. ఇది మధ్యతరగతి వారికి చాలా ఉపయోగక ⁄రంగా ఉంటుంది.

# ప్రతి రైతు ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**-వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (09) :** ప్రతి రైతు ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఇబ్రహింపట్నం మండలం లోని వర్షకోండ, వేములకుర్తి గ్రామలలో రైతువేదికలో పార్మర్ ఐడి కార్డుల రిజర్వేషన్‌ల ప్రకియను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి పౌరునికి ఆధార్ కార్డుతో గుర్తింపు ఇచ్చి 11 నంబర్లతో విశిష్ట సంఖ్య ఇవ్వాలని కేంద్ర



ప్రభుత్వం నిర్ణయించిందని, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగుతోదని, భూమి ఉన్న ప్రతి రైతులకు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూయాజమాన్య వివరాలను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ ఐడి అనుసంధానం చేయబడుతుంది. కావున పీఎం కిసాన్ లబ్ధిదారులు తర్వాత వచ్చే విడత పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ తో లింకు చేయబడిన ఫోను తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మీసేవ వద్ద చేయించుకోవలన్నారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న, నాయకులు బుర్రి ముత్యం, అరె రమేష్, ఎఇఓ లు రవళిక, సాయికృప రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి నరసింహునికి అన్నకూటోత్సవం

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రస్థ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థా నంలో నిర్వహిస్తున్న స్వామివారి నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రధానాలయమైన లక్ష్మీ సమేత యోగానంద నరసింహాలయంలో అన్నకూటోత్సవ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. స్వామి వారి గర్భాలయాన ఎదురుగా కూటం అన్నం ఉంచి, ఆరగింపు జరిపితే, స్వామి వారు సకల ప్రాణులకు ఆహారం ప్రసాదిస్తారని శాస్త్ర వచనం. ఆగమ శాస్త్రానుసారం ఏడాదికోమారు నవరాత్రి దినాలలో జరిపే ఈ అరుదైన కార్యక్రమం సందర్భంగా ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య



చొరవతో, దేవస్థానంలో ప్రత్యేకించి తయారు చేయించిన అన్న నివేదనలను అర్చకులు శ్రమకోర్చి గంపలలో తెచ్చి, ప్రధానాలయంలో స్వామి సన్నిధిన అన్న కూటం ఏర్పాటు చేసి, వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా నివేదించారు. అనంతరం భక్తులకు ప్రసాదాల రూపంలో నైవేద్యాలను అందజేశారు. ఏసీ ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తల మండలి సభ్యులు, వేదవిదులు బొజ్జా



రమేశ్ శర్మ, సంపత్ కుమార్, రాజగోపాల్ శర్మ, తాడూరి బాల కిష్టయ్య శర్మ, బలరాం శర్మ, పాలెపు దత్తాత్రి శర్మ, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరవలేనిది

**-ఎల్లప్పుడూ విలేకరులకు అందుబాటులో ఉంటాను**
**-ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 05 :** తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరవలేనిది అని ఎల్లప్పుడూ విలేకరులకు అందుబాటులో ఉంటాను అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైనటువంటి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ,గౌరవ అధ్యక్షులు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగ%శీ% విజయ్, సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సుద్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ,ఎం.డి సమియోద్దీన్ , జాయింట్



సెక్రెటరీ పింజరి శివ,కార్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్ , పోనుగాని మహేందర్, ఆదిల్ పాషా, భాషెట్టి హరీష్, ఎండి సోహెల్, ఎండి హైమద్, ముత్యాల రమేష్, రఫీ ఉల్లా,సిరికొండ విజయసాగర్ , కుర్ర రాజేందర్, యానం రాకేష్,లను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల.సంజయ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న మీడియా మిత్రులకు నేనెప్పుడూ అండగా ఉంటానని అన్నారు, అలాగే 60 సంవత్సరాల తెలంగాణ కలను సాకారం చేసింది కేసీఆర్ అని దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపింది కేసీఆర్ అని అన్నారు. 14 ఏళ్ల పాటు తెలంగాణ అంతటా తిరిగి ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా తెలుసుకున్న వ్యక్తి. 10 ఏళ్ల పాలనలో తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దారనీ ఇప్పుడు 18 నెలలుగా ప్రజల తరఫున ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నారు. కేసీఆర్ కి ప్రజల కష్టసుఖాలు తెలిసినందువల్లే, ఆడపిల్లల పెళ్లి బాధ్యతను గుర్తించి 'కల్యాణలక్ష్మి' పథకాన్ని తీసుకొచ్చారు. మేనిఫెస్టోలో లేని సంక్షేమ పథకాలను కూడా అమలు చేశాము. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోని కూడా వాళ్లు సక్రమంగా నిర్వహించడం లేదని అన్నారు. అప్పుకొరకు ఏదైనా బ్యాంకు దగ్గరికి వెళితే నన్ను చెప్పుల దొంగను చూస్తున్నట్టు చూస్తున్నారని స్వయానా సీఎం రేవంత్ రెడ్డి అనడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ వచ్చినప్పుడు తెలంగాణ నికర ఆదాయం కేవలం 4000 కోట్లు ఉన్న ఆదాయాన్ని కేసీఆర్ 18 వేల కోట్ల నికర ఆదాయానికి తీసుకువచ్చారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ఆదాయాన్ని అలాగే ఉంచి ఇంకా కేవలం 18 వేల కోట్లు ఆదాయం ఉంది నేను ఏం చేయాలా అనడం సిగ్గుచేటు అని అన్నారు. ఎల్లవేళలా జర్నలిస్టులకు అందుబాటులో ఉంటానని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు.



## ఆంక్షలు లేకుండా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి

**చురకలు విలేకరి, రాయికల్, మే 9 :** ఆంక్షలు లేకుండా అర్హులకు రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలని బి. ఆర్ . ఎస్ మండల కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిరుపేద యువతకు స్వయం ఉపాధి పథకాలకు చేయూతనిచ్చే పథకాలను గతంలో మాదిరి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లబ్ధిదారులను కుదించడానికి సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే అమలు చేయమని కొర్రీలు పెడుతుందని ఆరోపించారు. 50 శాతం మంది లబ్ధిదారులకు పాన్ కార్డు లేవని, గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగుల చేయూత అందించేందుకు యువ వికాసం పథకాన్ని గతంలో మాదిరి అమలు చేయాలని కోరారు.



## వ్యవసాయ బావిలో పడి వృద్ధురాలు మృతి

**చురకలు విలేకరి, రాయికల్, మే 9 :** మతిస్థిమితం సరిగ్గా లేక ఇంట్లో సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లిన వృద్ధురాలు వ్యవసాయ భావిలో పడి మృతి చెందిన సంఘటన రాయికల్ పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాయికల్ పట్టణానికి చెందిన మామిడి రాజు బాయి (85) ఈనెల 5వ తేదీ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో నుండి బయటకు వెళ్లిన వృద్ధురాలు తిరిగి రాకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. పోలీసులు కుటుంబ సభ్యులు వృద్ధురాలు కోసం గాలించగా శుక్రవారం రాయికల్ రామజిపేట్ రోడ్డు గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో మృతదేహాన్ని గుర్తించగా స్థానిక పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. మృతురాలు మనవడు మామిడి సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సుదీర్ రావు తెలిపారు.



## వైభవంగా కొండ స్వామి కళ్యాణ మహోత్సవం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 9 :** మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో పురాతన కొండస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ కమిటీ వారు శుక్రవారం కొండస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిచారు. ఏడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ జాతరలో రెండవ రోజు శుక్రవారం స్వామివారి కళ్యాణం కాగా ఇల్లెందుల కృష్ణమాచారి పూస్తే,మట్టెలు ,ముత్యాల తలంబ్రాలు ఆలయకమిటి వారికి అందించగా భక్తులతో ఊరేగింపు జరుపి పురోహితులు చక్రపాణి మధవాచార్యులు ఆద్వర్యంలో కమనీయ రమణీయంగా కళ్యాణ మహోత్సవం జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కన్నులారా స్వామివారి కళ్యాణం తిలకించారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు,కాంగ్రెస్ నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండస్వామి ఆలయ, గ్రామబివృది కమిటి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఒక గొప్ప వ్యక్తిని బార్ అసోసియేషన్ కోల్పోయింది

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 09 :** ఒక మంచి న్యాయవాదిని ఉన్నత వ్యక్తిత్వం ఉన్న ఒక సభ్యున్ని మెట్ పల్లి బార్ అసోసియేషన్ కోల్పోయిందని అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. న్యాయవాది గోరుమంతుల ప్రభాకర్ గురువారం నాటి ఆకస్మిక మృతికి శుక్రవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేసారు. అనంతరం ఆయన ఫోటోకి పూలమాల వేసి, సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పది సంవత్సరాల న్యాయవాద వృత్తిలో ప్రభాకర్ మంచి పేరు తెచ్చుకోవడంతో పాటు అందరితో స్నేహపూర్వకంగా



ఉండేవాడని, ఆయన మరణం తోటి న్యాయవాదుల్ని శోక సముద్రంలో లో ముంచిందన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ, ప్రభాకర్ న్యాయవాదిగా మంచి పేరు తెచ్చుకుంటున్న క్రమంలోనే, అనారోగ్యంతో మా అందరి మధ్య నుండి వెళ్లిపోవడం బాధాకరంగా ఉందని, వారి పవిత్ర ఆత్మ శాంతించాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం వ్యక్తం చేసారు. ఈ సంతాప కార్యక్రమం లో తోగిటి రాజశేఖర్, పసునూరి శ్రీనివాస్, పడిగేలా శ్రీనివాస్, రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, వడ్డేపల్లి శ్రీనివాసన్, బర్ల లక్ష్మణ్, ఏలేటి నరేందర్ రెడ్డి, పుప్పాల లింబాద్రి, గడ్డం శంకర్ రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి, ఎలుముల రాంబాబు, వేముల సునీల్, దయ్యా రాజారాం, ఓగులపు శేఖర్, ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, చిప్ప జనార్ధన్, పసునూరి సుదర్శన్, తెడ్డు ఆనంద్, జేడి సుధాకర్, మన్నె గంగాధర్, మగ్గిడి నర్సయ్య, హరిభూషన్, ఉడుత ప్రశాంత్, మార్క వంశీ, తుల రాజేందర్, చింతకుంట శంకర్, తెడ్డు సురక్ష, సంకోజీ తనూజ, ఒజ్జెల శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు

**చురకలు విలేకరి, రాయికల్, మే 9 :** ఆపరేషన్ సిందూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా రాయికల్ పట్టణంలోని నాగారం హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కశ్మీర్ లో పహల్గామ్ ఘటన తరువాత ప్రతి భారతీయునిలో ఆవేదనకు ప్రతీకారంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పైన భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం అనేది భారత్ శక్తి యుక్తులకు నిదర్శనమన్నారు. భారత



సైనిక దళాలు ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేసిన నేపథ్యంలో వారికి భారతీయులు ప్రతి ఒక్కరు మద్దతు తెలుపాలన్నారు. ఇండియా – పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి, భారత భూభాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని,ఈ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ ఛైర్మన్ దాసరి గంగాధర్,కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,కుర్మ మల్లారెడ్డి,ఎలిగేటి అనిల్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, నాయకులు మచ్చ నారాయణ, గాజెంగి అశోక్,వాసం దిలీప్,చింతకుంట సాయి కుమార్,బొమ్మకంటి నవీన్, సుమన్, భరత్,మహేష్,పవన్,అశోక్, రంజిత్ అర్చకులు సంతోష్ పాల్గొన్నారు.

# ప్రభాకర్ మృతి తీరని లోటు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 9 :** ఒక మంచి న్యాయవాదిని ఉన్నత వ్యక్తిత్వం ఉన్న ఒక సభ్యున్ని మెట్ పల్లి బార్ అసోసియేషన్ కోల్పోయిందని అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. న్యాయవాది గోరుమంతుల ప్రభాకర్ ఆకస్మిక మృతికి శుక్రవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేసారు.ఆయన ఫోటోకి పూలమాల వేసి, సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పది సంవత్సరాల న్యాయవాద వృత్తిలో ప్రభాకర్ మంచి పేరు తెచ్చుకోవడంతో పాటు అందరితో స్నేహపూర్వకంగా ఉండేవాడని, ఆయన మరణం తోటి న్యాయవాదుల్ని శోక సముద్రంలో లో ముంచిందన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ, ప్రభాకర్ న్యాయవాదిగా మంచి పేరు తెచ్చుకుంటున్న క్రమం లోనే, అనారోగ్యంతో మా అందరి మధ్య నుండి వెళ్లిపోవడం బాధాకరంగా ఉందని,వారి పవిత్ర ఆత్మ శాంతిం చాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం వ్యక్తం చేసారు. ఈ సంతాప కార్యక్రమం లో తోగిటి రాజశేఖర్, పసునూరి శ్రీనివాస్, పడిగేలా శ్రీనివాస్, రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, వడ్డేపల్లి శ్రీనివాసన్, బర్ల లక్ష్మణ్, ఏలేటి నరేందర్ రెడ్డి, పుప్పాల లింబాద్రి, గడ్డం శంకర్ రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి, ఎలుముల రాంబాబు, వేముల సునీల్, దయ్యా రాజారాం, ఓగులపు శేఖర్, ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, చిప్ప జనార్ధన్, పసునూరి సుదర్శన్, తెడ్డు ఆనంద్, జేడి సుధాకర్, మన్నె గంగాధర్, మగ్గిడి నర్సయ్య, హరిభూషన్, ఉడుత ప్రశాంత్, మార్క వంశీ, తుల రాజేందర్, చింతకుంట శంకర్, తెడ్డు సురక్ష, సంకోజీ తనూజ, ఒజ్జెల శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్

# విజయవంతం పట్ల సంబరాలు




**చురకలు విలేకరి, కోరుట్ల, మే 9 :** భారత సైన్యం సీమాంతర ఉగ్రవాదం పై విజయవంతంగా జరిపిన ఆపరేషన్ సింధూర్ సందర్భంగా భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ సాయంత్రం నమాజ్ ప్రార్థనల తర్వాత కోరుట్ల పట్టణంలో ముస్లింలు కార్గిల్ క్రాస్‌రోడ్స్ నుండి ర్యాలీని నిర్వహించారు. పట్టణం లోని ముస్లింలందరూ ఈ ర్యాలీలో పాల్గొని భారత సైన్యానికి తమ మద్దతు తెలిపారు.మేము భారతీయ ముస్లింలు మన దేశం,భారత సైన్యంతో ఎటువంటి వివక్షత లేకుండా నిలబడతాము మన దేశాన్ని రక్షించ డానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని ,మన దేశ సరిహద్దులను రక్షించడం మతపరమైన జాతీయ బాధ్యత మేము ఈ బాధ్యతను ఇంతకుముందు నెరవేర్చాము భవిష్యత్తు లో కూడా అలాగే చేస్తామన్నారు.ఇది దేశ సమగ్రతకు సంబంధించిన సమస్య భారతదేశంలోని అన్ని జాతీయ సంస్థలు , రాజకీయ నాయకులు, మతపరమైన పార్టీలు తమ దేశంతో నిలుస్తాయని, అవసరమైతే ఏ స్థాయి త్యాగానికైనా సిద్ధంగా ముందు ఉంటామని, పట్టణంలోని అన్ని రాజకీయ,జాతీయ మతపరమైన పార్టీల నాయకులు, అన్ని యువజన సంస్థల సభ్యులు, సామాజిక కార్యకర్తలు, ముస్లిం మత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణి చేసిన కూన గోవర్ధన్



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మే 09 :** వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులకు, హమాలీ కూలీలకు మజ్జిగ పంపిణి చేసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన.వారితో పాటు కిసాన్ సెల్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,కోట దుర్గ రాజ్,కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్,మొగిలి రాజేందర్, బైండ్ల శ్రీకాంత్,ముద్దం ప్రశాంత్,మజ్జు,కోరే రాజు,సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 9 :** ఉత్తరఖాండ్లోని డారడన్ లో శుక్రవారం నిర్వహించిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన ధర్మపురికి చెందిన చెందిన బుక్యా శ్రావణి 52 కేజీల విభాగంలో స్క్వాడ్ 105 బెంచ్ ప్రెస్ 50 కేజీలు డేట్ లిఫ్ట్ 115 మొత్తం 270 కేజీల బరువు నెత్తి బ్రాంజ్ మెడల్ సాధించింది. దేశానికి రాష్ట్రానికి జిల్లాకు గుర్తింపు తెచ్చుకున్న శ్రావణి స్వస్థలం నక్కల్ పేట ప్రస్తుతం మగ్గిడి ఆదర్శ కళాశాలలో ఎంపీసీ రెండో సంవత్సరం చదువుతుంది జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన శ్రావణి ని ప్రిన్సిపాల్ పద్మ వైస్ ప్రిన్సిపాల్ మహేష్ ఫిజికల్ డైరెక్టర్ తమ్ముడి రాజేందర్ అధ్యాపక బృందం అభినందించారు.



## భారత సైన్యానికి ఎల్లప్పుడు అండగా ఉంటాం



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 9 :** కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రవాద చర్యకు ప్రతీకార చర్యగా పాకిస్తాన్ తీవ్రవాద శిబిరాల పై దేశ సైనికులు ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా ముస్లింల ప్రత్యేక ప్రార్థనల అనంతరం జగిత్యాల ముస్లిం సోదరుల తరపున భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మీర్ ఖాజిమ్ అలీ మాట్లాడుతూ మరొక సారి భారత్ వైపు కన్నెత్తి చూస్తే ప్రపంచ పటం నుండే పీకి పారేస్తామని, ఇప్పటికైనా పాకిస్తాన్ బుద్ధి తెచ్చుకోవాలని హెచ్చరిస్తూ దేశ సైన్యం పాకిస్తాన్ తీవ్రవాద శిబిరాలను పూర్తిగా తుడిచిపెట్టే ప్రక్రియలో వారికి మరింత బలం చేకూరాలని ప్రతి ఒక్కరం మన భారత సైన్యానికి అండగా ఉందామని కోరారు. ఈ కార్యక్రమంలో ముజీబుద్దీన్, ముకస్సర్ అలీ నేహాల్, సలాఉద్దీన్ మున్నా, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన ములకలపల్లి వాసుల దశాబ్దాల కల

**-మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 9 :** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ముల్కలపల్లి వాసుల కల అయినా రేషన్ షాప్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో నెరవేరింది. దీంతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు. వివరాలకు వెళితే జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ములకలపల్లి వాసులు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న జూలపల్లి కి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునేవారు గ్రామానికి చెందిన తీగల రాజయ్య తో పాటు పలువురు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జిల్లా కలెక్టర్ ద్వారా ములకలపల్లికి రేషన్ షాపును కేటాయించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా తీగల రాజయ్య మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా జూలపల్లి నుండే సరుకులు తెచ్చుకునే వారమని ప్రస్తుతం గ్రామంలో రేషన్ షాప్ ఏర్పడడంలో మంత్రి శ్రీధర్ బాబు కీలకపాత్ర వహించాలని ఆయనకు గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోలెపల్లి దశరథం, గున్నాల శ్రీనివాస్ చిరంజీవి, గౌడ్,మండదనమ్మ, తీగల వరలక్ష్మి వడ్డే మల్లికాంబ గుడిసెల లక్ష్మి దుర్గమ్మ అనూష తీగల సరోజన గొల్లపల్లి కుమార్ బొల్లెపల్లి వెంకటేశం పల్లి సదయ్య నాగరాజు స్వరూప మోత్కూరి కుమార్ , వడ్డేపల్లి సతీష్ వడ్డేపల్లి నరసయ్య పులి రాయసం మెట్టు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువుల పంపిణీ




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 9 :**

అర్జీ త్రి ఏరియాలోని ఓసిపి టు లో ఈపి ఆపరేటర్ గా పనిచేస్తున్న పాల కృష్ణమూర్తి వారి తండ్రి పాల నర్సయ్య 40వ వర్ధంతి పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పాల కృష్ణ మూర్తి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ కూలి పనిచేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నారు.గత వర్షకాలంలో వర్షానికి ఇల్లు కూలడం వల్ల ఇప్పుడు వారికి ఇల్లు కూడా సరిగా లేదని సింగరేణి యువ బలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే సహాయం చేయడం జరిగింది. మేము సహాయం అందించే కుటుంబాలు ఆరోగ్యరీత్య, వయస్సు భారం వల్ల పని చేసుకోలేక ఇబ్బంది పడే వారికి, పని చేస్తేగాని పూట గడవని వారిని గుర్తించి సహాయం చేస్తున్నామని తెలిపారు. మేకల మారుతి యాదవ్ దాతలను తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని తెలిపారు. అనంతరం గంట వెంకటరమణ రెడ్డి మరియు మేకల మారుతి యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో చేస్తున్న సేవ కార్యక్రమాలు అమోఘమని మాజీ వార్డు సభ్యులు రెండ్ల కుమారస్వామి తెలిపారు.అలాగే సహాయం చేసినందుకు పాల కృష్ణ మూర్తి కుటుంబసభ్యులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, మేకల మారుతి యాదవ్, బూర్గు రాజు, కొంతం బాపు,మామిడి హరీష్,బిరుదు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయ బృందం కృషి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 09 :**

వేసవి సెలవులు వస్తున్నాయంటే ఎవరైనా చాలా ఆనందంగా విహార యాత్రలు చేయడానికి అవకాశం దొరుకుతుందని అనుకుంటారు. కానీ దానికి భిన్నంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మన్నెంపెల్లి ఉపాధ్యాయులు ఆలోచించారు. వేసవి సెలవులలో విద్యార్థులు సమయాన్ని వృధా చేయ కుండా ఆటపాటల పేరుతో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకుండా ఈతలు గొట్టడానికి వెళుతూ ప్రమాదాలకు గురికాకుండా ఉండడం కోసం దానితోపాటు సెలవులను సద్వినియోగం చేసుకోవాలన్న ఉద్దేశంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మన్నెం పల్లి ప్రధానోపాధ్యాయుల యొక్క వారి సహకారంతో ఉపాధ్యాయ బృందము దాదాపు ఒక నెల రోజులపాటు శ్రమించి విద్యార్థులకు వేసవి సెలవుల్లో చేతిరాత, చదవడం,గణితము సాధారణ పరిజ్ఞానం వంటి అంశాలలో ప్రావీణ్యాన్ని సాధించేందుకు అవసరమైన పుస్తకాలను దాదాపు ఉపాధ్యాయులే 20వేల రూపాయలను వెచ్చించి గుంటూరు నుండి తెప్పించి పాఠశాల చివరిదినం రోజు తల్లిదండ్రుల యొక్క సమక్షంలో విద్యార్థులకు అందజేయడం జరిగింది. తదుపరి ఉపాధ్యాయ సూచన ప్రకారం ప్రతి విద్యార్థి ప్రతిరోజు తేదీ వేసి గణితం ఒక పేజీ ఆంగ్లము ఒక పేజీ తెలుగు ఒక పేజీ జీకే ఒక పేజీ రాసి చదివి తప్పులు లేకుండా చూసుకొని వాటిని ఉపాధ్యాయులు మూల్యాంకనం చేయడం కోసం తరగతి వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేయాలని నిర్దేశించడం జరిగింది. దాంతోపాటు ఉపాధ్యాయులు ఈ వేసవి సెలవులలో ఇప్పటికే మూడుసార్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మన్నెంపల్లి పరిధిలో ఉన్న మన్నెంపల్లి ,పోరండ్ల గ్రామాలలో సందర్శించి భౌతికంగా విద్యార్థుల యొక్క నోట్స్ ని కరెక్షన్ చేయడం జరిగింది. వేసవి సెలవులు ముగిసే లోపు మరొక మూడు సార్లు విద్యార్థుల యొక్క నోట్స్ ని మూల్యాంకనం చేయాలని నిర్ణయించుకోవడం జరిగింది. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకె కాక పాఠశాలలో చేరబోయే విద్యార్థులకు కూడా ఈ నోట్ బుక్స్ ను అందించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థుల యొక్క సంఖ్యను పెంచడం కోసం ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో ఉపాధ్యాయ బృందము గత రెండు నెలల నుండి గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులను పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించడం జరుగుతుంది. పాఠశాలలో ఉన్న సదుపాయాలు ఉపాధ్యాయ బృందం యొక్క బోధనా తీరు వాటీని సవివరంగా వివరించి వారిని పాఠశాలలో చేరాలని తల్లిదండ్రులను విద్యార్థులను కోరగా ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలలో చేరేందుకు ఆసక్తిని చూపెట్టడం జరిగింది. ఈ విధంగా జిల్లాలో ఎక్కడా లేనివిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మన్నెంపెల్లి యొక్క ఉపాధ్యాయ బృందము ప్రధానోపాధ్యాయుల యొక్క సహకారంతో గత రెండు నెలల నుండే బడిబాట నిర్వహించడంతోపాటు బడిలో చేరే విద్యార్థులను గుర్తించడం ఆ నూతన విద్యార్థులకు పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేయడం వాటిని వేసవి సెలవు ఇంటికి తిరిగి మూల్యాంకనము చేయడము అనేది అభినందించదగ్గ విషయంగా చెప్పవచ్చు. ఈ విధంగా పాఠశాల యొక్క ఉపాధ్యాయ బృందాన్ని వారికి మార్గ నిర్దేశనం చేస్తున్న ప్రధానోపాధ్యాయులను గ్రామ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు అభినందించడం జరిగింది.

# గిరిజన గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) :** 2025- 26 విద్యా సంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు) లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంథని గిరిజన గురుకుల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని పట్టణంలోని గిరిజన జూనియర్ కళాశాల (బాలికలు)లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో మొదటి సంవత్సరానికి గిరిజన, గిరిజనేతర బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్ ఈనెల 16న నిర్వహించడం జరుగుతుందని, పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన బాలికలు అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ తీసుకొని రాగలరని ఆయన తెలిపారు. వివరాలకై 8333925362 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని ఆయన పేర్కొన్నారు.

# బీమా నగదు అందజేత



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 09 :** శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం అలుగునూర్ సంఘం సభ్యుడైన కాకుమాను సాంబశివరావు ఇటీవల కాలంలో అనారోగ్యం కారణం చేత మరణించినారు వారికి భీమా డబ్బులు రావడం జరిగింది ఈ బీమా డబ్బులు వారి నామిని కాకుమాను అనిత భార్య నియమిత పొదుపుల అభయనిధి విపత్ సహాయం మొత్తం రూ, 89,989 లు సమితి అధ్యక్షులు గుంటి వెంకటేశ్వర్లు గారు సంఘం అధ్యక్షులు సిరిసిల్ల అంజయ్య గారు ఉపాధ్యక్షులు చల్ల లక్ష్మణ్ గారు పాలకవర్గం గుడిపాటి లక్ష్మారెడ్డి చిందం చంద్రయ్య సింగం రమేష్ జాప దేవేందర్ రెడ్డి తమ్మనవేని ఓదేలు చౌదరి పరుశురాములు చల్ల శ్రీనివాస్ అగునూరి నరేష్ కుమార్ గంజి సంజీవ్ చిందం మల్లేశం మరియు సంఘం అకౌంటెంట్ అనుమాండ్ల ప్రవీణ్ గార్ల సమక్షంలో సమితి అధ్యక్షులు మరియు సంఘం అధ్యక్షులు వారి నామినీకి బీమా డబ్బులు అందజేయడం జరిగింది.

# కొండ స్వామి జాతర ఉత్సవాలలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , మే 09 :** కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో ని పురాతనకొండ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఏడు రోజులపాటు నిర్వహించనున్న ఈ జాతర రెండవ రోజుఅయినశుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు మరో కాంగ్రెస్ నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తో కలిసి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్రెడ్డి మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం ప్రముఖ న్యాయవాది సురభి అశోక్ ఇల్లేందుల రాజు స్థానినాయకులు పిడుగు తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు

# మహిళల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయి

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 9 : మహిళల కోసమే షీ టీమ్లు పనిచేస్తున్నాయని షీ టీం ఇన్చార్జి ఎస్సై లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు పెద్దపెల్లి, శాంతి నగర్ లోని బ్రయిటేన్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్



మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత, సురేష్, మౌనిక మరియు బ్రయిటేన్ ఇన్స్టిట్యూట్ సార్ హరీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ నిరుద్యోగుల...పాలిట శాపం

**-షరతులు లేకుండా రాజీవ్ యువ వికాసం అమలు చేయాలి**

**-బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్**

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 09 : నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ధిదారునికి సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం వల్ల అందని ద్రాక్షగానే మారుతోందని బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ తెలిపారు. వీర్నపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే



లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ పథకం ఆయా సంబంధిత శాఖ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం ద్వారా యువత తీవ్రంగా నష్టపోతుందన్నారు. అసలు సిబిల్ స్కోర్ అంటేనే అవగాహన లేని ప్రజానీకానికి ఈ నిబంధన పెట్టడం సరి అయిన పద్ధతి కాదు అని దుయ్య బట్టారు. కరోనా కాలంలో ఆర్థిక వ్యవస్థ తినడం మూలంగా యువత ఆన్లైన్ లోన్‌ల వైపు పోవడం మూలంగా క్రెడిట్ హిస్టరీ దెబ్బతిన్నది అని అన్నారు. ఏలాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాసం అమలు చేయాలి అని కోరారు. దేశాన్ని దోచుకొని వందల కోట్లు ఎగ్గొట్టే బడా కార్పోరేటర్లు దేశాలు దాటిన లేని కండిషన్లు నిరుద్యోగ యువతకు ఎందుకన్నారు. తక్షణమే సిబిల్ నుండి నిరుపేద యువతకు మినహాయింపు ఇవ్వాలన్నారు. అటు ప్రభుత్వం ఇటు బ్యాంక్ వారు పెద్ద మనసుతో ఆలోచించాలన్నారు. సిబిల్ నిబంధన ఇటు సంక్షేమ పథకాలకు మరియు రైతు పంట రుణాలను కూడా అమలు చేయడం అనేది తెలంగాణ ప్రజానీకాన్ని దగా చేయడమే అని అన్నారు. మినహాయింపు ఇవ్వకుంటే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని ప్రశాంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ నిబంధనలు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మాట్లాడాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గజ్జెల భూమరాజు,తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క

**-పిల్లల వైద్యశాల, మహిళలకు ఆరోగ్య సంరక్షణ వైద్య సేవలు : ఎమ్మెల్యే నాయిని**



చురకలు ప్రతినిధి, హనుమకొండ, మే 09 : హనుమకొండ నయీమ్ నగర్ సెంటర్ నందు కీర్తి హాస్పిటల్ ను గ్రామీణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం రోజున ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ 50 పడకల ఆసుపత్రి నవజాతి శిశు పిల్లల అత్యవసర చికిత్స, మహిళల ఆరోగ్య సంరక్షణ అత్యుత్తమ 24/7 సేవలు అందుబాటులో ఉండాలని మంత్రి కోరారు. అందరికి అందుబాటులో పిల్లల హాస్పిటల్ ఉండటం గర్వకారణమని, హాస్పిటల్ లో అన్నిరకాల సదుపాయాలు ఉన్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నాయిని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ లో అనుభవం గల డాక్టర్స్ ఉన్నారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లలు, మహిళలకు ఆరోగ్యమైన చికిత్స అత్యుత్తమ సేవలు అందించే వైద్యశాలగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి హాస్పిటల్ నిర్వహకులు డాక్టర్ ముక్క దిలీప్ కుమార్, తదితర డాక్టర్లు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రెస్క్యూ శిక్షణ అందించడానికి

# మహిళా ఉద్యోగులకు ఎంపిక పరీక్ష

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 09 : రెస్క్యూ శిక్షణ కార్యక్రమానికి సంబంధించి, సంబంధిత విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల నుంచి సుసన్నద్ధమైన మరియు ఆసక్తి గల ఉద్యోగులను ఎంపిక చేయాలని నిర్ణయించబడి శుక్రవారం ఎంపిక కార్యక్రమాన్ని మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు నిర్వహించారు.మహిళా గ్రాడ్యుయేట్ ట్రైనీలు ఎలక్ట్రీషియన్లు జనరల్ మజ్దూర్స్ ,బదిలీ ఉద్యోగులు 18 మంది మహిళా ఉద్యోగులు ఈ ఎంపిక కార్యక్రమానికి హాజరైనారు,రెస్క్యూపద్ధతులలో నైపుణ్యం పెంపు, అత్యవసర పరిస్థితులలో స్పందన తీరు అభివృద్ధి,రిస్క్ మేనేజ్ మెంట్ నైపుణ్యాల అభివృద్ధి జ్ఞాపక పరీక్ష, శారీరక ఫిట్‌నెస్ పరీక్ష, ప్రథమ చికిత్స, వ్యక్తిగత ఇంటర్వ్యూ తదితర అంశాలపైన అభ్యర్థులకు ఎంపిక చేసి శిక్షణ అందించడం జరుగుతుంది.ఈ శిక్షణ ద్వారా,సంస్థ అత్యవసర సమయాల్లో అవసరమైన సేవలను అందించడానికి మరియు జాతీయ మరియు అంతర్జాతీయ రెస్క్యూ పోటీలలో



సింగరేణి సంస్థకు ప్రాతినిధ్యం వహించడానికి మహిళా రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయడానికి వీలౌతుందని జనరల్ మేనేజర్ రెస్క్యూ శ్రీ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రెస్క్యూ శిక్షణ కోసం మందమర్రి, కొత్తగూడెం ఏరియాలలో ఎంపిక కోసం ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఈ నెల 13 వ తేదీన భూపాలపల్లిలో ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు: 48 మంది భూగర్భ ఉద్యోగులు, మరియు 7 మంది ఉపరితల ఉద్యోగులు ఈ ఎంపిక పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు.ఉపరితల మరియు ఓపెన్‌కాస్ట్ మహిళా ఉద్యోగులు 3 నెలల పాటు భూగర్భ శిక్షణ పొందేందుకు అభ్యర్థుల అభ్యర్థన ను యజమాన్యం అనుమతించింది. సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరామ్ ఐఆర్ఎస్ ఆలోచనలకు అనుగుణంగా మహిళా ఉద్యోగులు ఉత్పత్తి కార్యకలాపాల నుండి రెస్క్యూ సేవల వరకు అన్ని రంగాలలో చురుకుగా పాల్గొనాలని తద్వారా మహిళా సాధికారతకు మరియు సంస్థ అభివృద్ధికి దోహద పడుతుంది.ఈ కార్యక్రమములో రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావ్, డివైఎస్ఇ మూర్తి, అడిషనల్ మేనేజర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్

**-అబలకు అత్యవసరంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న మన్నెగూడెం సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్**

చురకలు ప్రతినిధి,కోరుట్ల, మే, 09 : ఓ అబలకు అత్యవసరంగా రక్తదానం చేసి ప్రాణభిక్ష పెట్టి జగిత్యాల జిల్లా మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదాత సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ వైద్యులు, ఉద్యోగులు, రోగి బంధువులు, మిత్రులు అభినందించారు.వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణంలోని రేని ఎమర్జెన్సీ & క్రిటికల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన రాజుబాయి అనే మహిళకు అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరం అని వైద్యులు చెప్పడంతో అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తాన్ని కుటుంబ సభ్యులు రక్తదాత కోసం వెతుకుతూ




ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సుర్గి శ్రీనివాస్ రక్తదాత అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ను సంప్రదించగా మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను సంప్రదించారు. స్పందించిన సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మెట్ పల్లిలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చేశారు. కుటుంబ సభ్యులతో ఫంక్షన్ కి వెళ్ళవలసి ఉండగా రక్తం అవసరం సమాచారం ఫోన్ చేయగానే వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి మన్నెగూడెం సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ రక్తదానం చేశారు. సొంతింటి వాళ్ళకే ఆపదలో ఆదుకునేందుకు ఆలోచించే ఈ రోజుల్లో ఒక్కక్షణం ఆలోచించకుండా అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తం అవసరం అని చెప్పగానే వెంటనే స్పందించి కుటుంబ సభ్యులతో బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేసిన మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజనీకర్ రెడ్డి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ – సుర్గి శ్రీనివాస్,రక్తదాతఅనుసంధాన కర్త ఉదయ్ కుమార్, విద్యుత్ ఉద్యోగులు, రోగి బంధువులు, స్నేహితులు అభినందించారు.

# ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని ట్రాక్టర్ యజమానులు రాస్తా రోకో

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 09 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్, నారాయణపూర్ ఇసుక రీచ్ ల రద్దుపై మండల ట్రాక్టర్ యజమానులు మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. కామారెడ్డి -సిరిసిల్ల ప్రధాన రహదారి పై తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా శుక్రవారం రాస్తారోకో చేశారు. రావాలి,,,,, రావాలి,,,, కలెక్టర్ రావాలి,,,,,, అని టాక్టర్ యజమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, ఎస్ఐ రమకాంత్, ప్రొబేషనరీ ఎస్ఐ లక్ష్మణ్ అక్కడకు చేరుకొని రాస్తారోకో చేస్తున్నా



వారి ఆందోళనను విరమింప చేశారు . అనంతరం కొందరు ప్రతినిధులతో పాటు పలు పార్టీల నాయకులు తహసీల్దార్ సుజాతతో రీచ్ సమస్యపై మాట్లాడారు.ఒకే రీచ్ కు అనుమతి ఇవ్వడం వల్ల ఇసుక ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.3వేల నుంచి రూ.4 వేలు వసూలు చేస్తున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రీచ్ లకు అనుమతి ఇవ్వాలని దీంతో 1800 రూపాయలకు ఇసుక ట్రాక్టర్ ట్రిప్పు ప్రజలకు అంధుబాటులోకి వస్తుందన్నారు.పలు పార్టీల, గ్రామాల ప్రతినిధులు తహసీల్దార్ ను కోరారు. ఇసుక రీచ్ సమస్య పై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లుతానని తహసీల్దార్ సుజాత వారికి హామీ ఇచ్చారు.అక్కడ నాయకులు ఎస్ కే గౌస్ బాయి, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు చీటి లక్ష్మణ్ రావు, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా పల్లవోత్సవం,వసంతోత్సవం

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 9 :** ధర్మపురి పుణ్యక్షేత్రం లోని శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి వారి దేవస్థానం,లో గత ఏడూ రోజులగా నరసింహ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఆలయంలో స్వామి వారికి పల్లవోత్సవం, వసంతోత్సవం, అన్నకుటోత్సవం ఉత్సవాలు జరిగాయి. ఉదయం శ్రీస్వామి వారికి పురుషసూక్త, శ్రీసూక్త,కల్పోక్త, న్యాసక పూర్వక షోడశఉపచార పూజ, సహస్రనామార్చన, వంచోవనిషత్తులతో మరియు మన్యసూక్తముత్మోరియు రుద్రాభిషేకము పూజలు, విశేష పూజలు మరియు శ్రీస్వామి వారికి సప్త హారతులు, భజన కార్యక్రమములు నిర్వహించారు.శ్రీ నృసింహ నవరాత్రోత్సవాలలో భాగంగా అన్న కూటోత్సవము సందర్భముగా పలు రకముల పులిహోరాలు, దద్దోజనము, బజ్జిలు, వండ్లతో మహా నివేదన చేశారు. సాయంత్రం వల్లవోత్సవం, వసంతోత్సవములలో భాగంగా శ్రీస్వామి



వార్లకు, అమ్మ వార్లకు పలు రకముల పండ్ల రసములతో అభిషేకము వైభవముగా నిర్వహించి సప్తహారతులు, వేద మంత్రపుష్పం, భజన కార్యక్రమములు నిర్వహించారు.ఈ కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,ఆలయ అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మకర్తలు నేదునూరి శ్రీధర్,గుడ్ల రవీందర్, రాపర్తి సాయి కిరణ్, స్తంభంకాడి గణేష్,ఎదులపురం మహేందర్, వెంకటేష్, బి.పోచయ్య, కె.పవన్ కుమార్, ఎమ్.మల్లేష్, ఎస్.తిరుపతి, వి. సౌజన్యనరేందర్, దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, సిహెచ్ రమణయ్య, అర్చకులు నంబి నర్సింహమూర్తి, నేరేళ్ళ సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్, సముద్రాల వంశీ, చక్రపాణి కిరణ్, అభిషేక పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



### భూభారతి రెవెన్యూ

# సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 9 :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ, గంగాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు లో పాల్గొని రైతులతో మాట్లాడారు. వారి



సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మండలం లోని రెండు టీములు ఏర్పాటు చేయడమైనది ఒకటి బుగ్గారం మండల తహసిల్దార్ గంగాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు ధర్మపురి తహసిల్దార్ వెల్గొండ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారు. రైతులకు పెండింగ్లో ఉన్న భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను నేడు కాకుండా రేపు కూడా అధికారులకు అందించవచ్చని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ సదస్సులో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, బుగ్గారం తహసిల్దార్ మజీద్, ధర్మపురి తహసిల్దార్ కృష్ణ చైతన్య, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీటి బావి పనులకు భూమిపూజ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 09 :** తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో నూతనంగా చేపడుతున్న మంచి నీటి బావి నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేణికుంటలోని ఎల్లమ్మ గుడి ప్రాంతంలో చేపడుతున్న మంచినీటి బావి తవ్వకం వల్ల ప్రజల మంచినీటి అవసరాలు తీరుతాయన్నారు. ప్రజలకు ఉపయోగ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, రెడ్డిగాని రాజు, రాములు యాదవ్, ఎలుక రాజు,కొత్త తిరుపతి రెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొండల్ రావు బోయిని దివాకర్, బొంగోని రాజు, కృష్ణబాబు, హసన్, పులి కృష్ణ, ముక్కిస రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# రామగిరి కస్తూరిబా కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ఆహ్వానం



పొన్నూరు గ్రామంలో గల కస్తూరిబా గాంధీ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ కొరకు దరఖాస్తులు కూర్చున్నారు.రామగిరి మండలం, పన్నూరు గ్రామంలోని కస్తూరిభాయి గాంధీ పాఠశాల యందు జూనియర్ కళాశాల మంజూరు కావడం జరిగింది.దీనిలో ఎంపీసీ మరియు కంప్యూటర్ సైన్స్ గ్రూపులు కలవు.ఎంపీసీ గ్రూపులో 40 సీట్లు మరియు కంప్యూటర్ సైన్స్ గ్రూపులో 40 సీట్లు కలవు.జూనియర్ కళాశాల మొదటి సంవత్సరంలో ప్రవేశం కోరు విద్యార్థినులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ మరియు 10 వ తరగతి షార్ట్ మెమోతో కేజీబీవీ రామగిరి పాఠశాల యందు నమోదు చేసుకోవాలని కోరారు.

# ఎల్లారెడ్డిపేటలో పట్టపగలు ఇంట్లో చోరీ

**-తాళం వేసిన ఇండ్లే వాళ్ళకు టార్గెట్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 09 :** తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లో చొరబడి పలు వస్తులను ఆభరణాలు దొంగిలించిన ఘటన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మొదటి బైపాస్ వైన్ షాప్ ఎదురుగా వాడలో ఉంటున్న శ్రీనివాస్ ఇంట్లో సంఘటన చోటుచేసుకుంది. ఇంటి ఓనర్ శ్రీనివాస్ అతని బార్య తో కలిసి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదురుగా ఉన్న హొటల్ నిర్వహిస్తారు.ఈ ఘాతుకానికి గుర్తు తెలియని దుండగులు పాల్పడ్డారు. ఈ సంఘటనకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.ఘటన స్థలానికి చేరుకొని పోలీస్ జాగిలాలు క్లూస్ టీమ్ పోలీసులు పరిశీలిస్తున్నారు.గుర్తుతెలియని వ్యక్తులు తాళం వేసిన ఇండ్లే టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్నందున ఎల్లారెడ్డిపేట పోలీసులు మండలంలో నిఘాను తీవ్రతరం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

# సైన్యానికి సీనియర్ సిటిజెన్స్ సంఘీభావం

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 9** : పహల్గాం దురాగతానికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ సంఘీభావం వ్యక్తం చేసింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో భారత సైన్యానికి సంఘీభావంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు జరిపారు. అనంతరం సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ



తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న భారత దేశానికి, భారత సైన్యానికి ప్రతి భారతీయుడు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. భారతదేశ ఆడ బిడ్డల నుదిటి సింధూరంను తుడిచి వేయలనుకునే ఉగ్రమూకలకు ఆపరేషన్ సిందూరే సమాధానమన్నారు. ఈ ఆపరేషన్ సిందూర్ విజయవంతం సంబరాల కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు,సత్యనారాయణ, దిండిగాల విఠల్,దేవేందర్ రావు,నారాయణ, ఇంద్రయ్య, సయ్యద్ యూసుఫ్,ఎం.డి.ఇక్బాల్ ,యాకూబ్ హుస్సేన్, జాన్సన్,కరుణ,విజయ లక్ష్మి,రాధ, జిల్లా,డివిజన్,మండల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

**చురకలు విలేకరి, కోరుట్ల, మే 9 :** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని కోరుట్ల డివిజన్ ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ జీవాకర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం అవగాహన వాల్ పోస్టర్లను,కరపత్రాలను ,స్టిక్కర్లను ఆర్డీవో ఆవిష్కరించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం



వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందన్నారు. చట్టం లోని ముఖ్య అంశాలను వాల్ పోస్టర్లు,కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం కార్యవర్గాలను ఆర్డీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.రాజమని, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి ఎన్ లక్ష్మీ నారాయణ, అసోసి యేట్ అధ్యక్షుడు రాజేశ్వర్,గౌరవ సలహాదారు గుంటుక సాంబమూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నాడు అగ్నికి ఆహుతి... నేడు పశువులకు గ్రాసం...

**-పారిశ్రామిక ప్రాంతంలో బహు ప్రియం...**

**-డిమాండ్ ధరతో పశు గ్రాసం అమ్మకాలు..**





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 9 :** ఒకప్పుడు పశుగ్రాసాన్ని నిప్పు పెట్టే రైతులే నేడు పశువులకు గ్రాసంగా మారింది. అలనాడు వరి కూలీల ద్వారా కోసి అనంతరం పంజా కొట్టడం లేక బంతి కొట్టడం జరిగేది. ఆ గడ్డిని పశువులకు వాడకంలో వచ్చేది.రాను రాను వ్యవసాయంలో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. హార్వెస్టర్ల ద్వారా వరిని కోసిన అనంతరం ఆ వరి గడ్డి పూర్తిగా వరి మల్ల లోనే వదిలి పెట్టేవారు. అనంతరం రైతులు దానికి నిప్పు పెట్టి కాల్చేవారు. ప్రస్తుతం ఆ గడ్డి వృధా పోకుండా రైతులు బేలర్ ట్రాక్టర్ ద్వారా చుట్టలు చుట్టి దాన్ని పశు గ్రాసంగా మార్చుకున్నారు. ఆ చుట్టలు ఒక ఎకరానికి సుమారు 35 నుండి 40 చుట్టలు అవుతాయి.పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని ,ఎన్టిపిసి, 8 ఇంక్ లైన్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఈ పశుగ్రాసానికి భలే డిమాండ్ ఉంది. పారిశ్రామిక ప్రాంతమైన ఈ ప్రాంతాల్లో ఒక్కోకట్ట 70 రూపాయల నుండి 100 రూపాయల వరకు అమ్ముతుంటారు. ఈ పశుగ్రాసాన్ని కోసినా అనంతరం బేలర్ తో చుట్టలు చుట్టి ట్రాక్టర్ల ద్వారా పట్టణ ప్రాంతాలకు పరిశ్రమ ప్రాంతాలకు తరలించి అక్కడ విక్రయిస్తుంటారు. గతంలో వృధాగా పోయిన వరిగడ్డి నేడు డిమాండ్తో అమ్మడం జరుగుతుంది.. అలాగే కొందరు ఆ గడ్డి కట్టలను తమ ఇళ్ళ రేకులపై ఎండవేడికి రాకుండా వేసుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం వరిగడ్డి వృధా పోకుండా పశుగ్రాసానికి ఎంతగానో ఉపయోగపడుతుంది..

**వరిగ్రాసం పూర్తిగా వినియోగంలోకి వస్తోంది...**

**ఒడ్నాల సంపత్ ట్రాక్టర్ డ్రైవర్.**



గతంలో మాదిరిగా వరిగ్రాసం వృధా పోకుండా వినియోగంలోకి వస్తోందని కమాన్ పూర్ మండలం సిద్దిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఒడ్నాల సంపత్ తెలియజేశారు. బేలర్ వారి చుట్టూ ట్రాక్టర్ వచ్చిన తర్వాత వరి ధాన్యాన్ని చుట్టలు చుట్టి పశుగ్రాసంగా వినియోగంలోకి వస్తోంది. అలాగే పారిశ్రామిక ప్రాంతాల్లో బలే డిమాండ్ గా ఈ గ్రరాసాన్ని అమ్మడం జరుగుతుంది.

# ప్రైవేట్ వాహనాలు వద్దు ఆర్టీసీ ముద్దు

**చురకలు విలేకరి, కోరుట్ల,మే 9 :** కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కి రెండు రాజధాని ఏసీ బస్సులు ఉండేవని, ఆ తర్వాత క్రమంగా ప్రయాణికుల యొక్క మంచి ఆదరణతో కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి ప్రతిరోజు 4 బస్సులు ( 2 ఏసీ, 2 నాన్ ఏసీ) నడుస్తున్నాయి. అలాగే కోరుట్ల నుండి కనిగిరి పామూరు కనిగిరి వింజమూర్ కి కూడా రెండు బస్సులతో మొదలయి ప్రయాణికుల మంచి ఆదరణతో 4 (నాన్ ఏసి)బస్సులు నడుస్తున్నాయన్నారు. ఈ మధ్యకాలంలో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా మరియు వాట్సప్ గ్రూపులలో కోరుట్ల నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు,శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి కోరుట్లకు ఈ సమయానికి వెహికల్ ఖాళీగా వెళుతుంది వెళ్లేవారు ఉంటే కాల్ చేయండని మెసేజ్ లు వస్తున్నాయి. అలాగే కనిగిరి పామూరు ఆంధ్ర సర్వీసులకు కూడా ప్రైవేట్ ట్రావెల్స్ నడుస్తున్నవని, మెసేజ్ లను చూసి కాల్ చేసి ఆ వెహికల్ లో వెళ్ళిపోతున్నారు.



అలాగే ట్రావెల్స్ లను బుకింగ్ చేసుకుని వెళ్ళిపోతున్నారు. దీనివలన కోరుట్ల నుండి ఎయిర్ పోర్ట్ కి వెళ్లే వారి సంఖ్య అలాగే కనిగిరి పామూరు మరియు వింజమూరు వెళ్లే ప్రయాణికుల సంఖ్య తగ్గిపోయి బస్సులు తగ్గిపోయే అవకాశం ఉంది. కావున ప్రజలందరూ కూడా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేసి సురక్షితమైన సుఖవంతమైన ప్రయాణాన్ని పొంది ఇంకా కొంచెం మంచిగా ఆదరిస్తే మరిన్ని బస్సులు పెరిగే అవకాశం కలదన్నారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ప్రతి ఒక్కరు ఆర్టీసీని ఆప్యాయతతో, ప్రేమతో ఆదరించగలరని తెలిపారు.

# ఎన్టిపిసి పవర్ ప్లాంట్లో మాక్ డ్రిల్



**-విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొంటాం**

**-పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ గోదావరిఖని మే 9 :** అనుకోని ఘటనలు ఏమైనా జరిగినట్లయితే వాటిని సమర్ధంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా.. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఎన్టిపిసి లోని ఎన్టిపిసి పవర్ ప్లాంట్ లో భద్రత సిబ్బంది తో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... అకస్మాత్తుగా ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే భద్రత సిబ్బంది ఎలా స్పందించాలో ముందు నుంచే అప్రమత్తం లో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అన్నారు. అనుకోని రీతిలో ప్రమాదాలు జరిగిన, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై రక్షణ దళాలు అప్రమత్తం అయి విపత్కర పరిస్థితుల్లో రక్షణ నిమిత్తం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలకు, అక్కడ ఎదురయ్యే పరిస్థితులకు అనుగుణంగా స్పందించవల్సిన తీరు పై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అరవింద్ కుమార్ సీనియర్ కమాండెంట్, ఎస్ ఆంజనేయ రాజు డిప్యూటీ కమాండెంట్, ఓ వి కె శాస్త్రి- డిప్యూటీ కమాండెంట్, జై కన్వర్- అసిస్టెంట్ కమాండెంట్ ఆకేశ్వర్ సింగ్- అసిస్టెంట్ కమాండెంట్ సిఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బందితో, ఎన్ టి పి సి హెచ్ఆర్ మరియు భద్రతా విభాగం పాల్గొంటారు.